# మార్పు రాకుంటే.. చావు డప్పు మోగిస్తాం

- మాదిగలను అణగదొక్కుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 15లోగా మాదిగలకు 2 సీట్లు ప్రకటించాలి: వంగపల్లి శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి

మషీరాబాద్, ఏప్రిల్ 8: పార్లమెంటు సీట్ల కేటాయింపులో సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలను విస్మరిస్తూ అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని టీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆరోపించారు. ఈ నెల 15వ తేదీలోగా మాదిగలకు ఎంపీ సీట్లు కేటాయించకపోతే గాంధీభవన్‌తోపాటు అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు. విద్యానగర్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో అధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క ఎంపీ సీటు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే ప్రకటించిన పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థులను 15వ తేదీలోగా మార్చి మాదిగలకు రెండు సీట్లు ఇవ్వాలని, లేని పక్షంతో 16వ తేదీన గాంధీభవన్‌తోపాటు అన్ని పార్లమెంటు నియోజకవర్గ కేంద్రాల్లో చావు డప్పు మోగిస్తామని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తామని తెలిపారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొల్లూరి వెంకట్, నందిగామ నర్సింహ్మా, రాజేశ్, శ్యాంరావు, వెంకట్, నాగరాజు, ప్ర వీణ్, రమేశ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఎంపీ టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసనకు దిగారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

# ఈటలపై క్రిమినల్ కేసు పెట్టాలి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు ఈటల బాధితుల సంఘం అధ్యక్షుడు సంపత్ ఫిర్యాదు

హుజూరాబాద్‌టౌన్, ఏప్రిల్ 8 : బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్య ర్థి ఈటల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్, డీజీపీకి ఈటల దళిత బాధితుల సంఘం అధ్యక్షుడు తిప్పారపు సంపత్ సోమవారం ఫిర్యాదు చేశారు. ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ప్రతినిధుల సాక్షిగా ఆయన అనుచరులు, తమపై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు.














